జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 1, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## తెలంగాణలో అపోలో ఫార్మసీ
# వెయ్యి స్టోర్ల మైలురాయి





## తూముకుంటలో కాసులు కురిపిస్తున్న
# అక్రమ నిర్మాణాలు..!

- అడిగింది ఇచ్చుకో...
అక్రమ నిర్మాణం చేపట్టుకో
- తూముకుంటలో అక్రమ షెడ్డుపై
చర్యలకు జంకుతున్న అధికారులు..!
- పొంతన లేని సమాధానాలు
చెప్పుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి
- అక్రమ నిర్మాణానికి అండగా
నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి



శామీర్ పేట్, మార్చి 01, (ప్రజాజ్యోతి) కీసర సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఉపేక్షించేదే లేదని, కొరడా జులుపిస్తామని గొప్పలు చెబుతున్న తూముకుంటలోని కథ రిసార్ట్స్ వెనుక అక్రమంగా నిర్మాణం చేపడుతున్న షెడ్డు కనబడడం లేదా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్ పేట్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తూముకుంట రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న కథ రిసార్ట్ వెనుక భారీ షెడ్ నిర్మాణం చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపడుతుండడం తో స్థానికులు అధికారుల పని తీరు పై విమర్శిస్తున్నారు.

## విద్యార్థుల సురక్షిత రవాణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల బృహత్తర యజ్ఞం



## శంషాబాద్ లో విశాఖ శారద పీఠం ట్రస్ట్ కు రెండు ఎకరాల భూమి కేటాయింపు

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భూమి కేటాయించాం
- శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్



## ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కార్పొరేట్ స్థాయి వైద్యం

- ఎమ్మెల్యే శ్రీగణేష్

### రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత

**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి లాల్‌బజార్‌కు చెందిన రమాదేవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని (నిమ్స్) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో, కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సంప్రదించారు. ఎమ్మెల్యే కార్యాలయం



## తూముకుంటలో కాసులు కురిపిస్తున్న

# అక్రమ నిర్మాణాలు..!

**- అడిగింది ఇచ్చుకో... అక్రమ నిర్మాణం చేపట్టుకో**
**- తూముకుంటలో అక్రమ షెడ్డు పై చర్యలకు జంకుతున్న అధికారులు..!**
**- పొంతన లేని సమాధానాలు చెప్పుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి**
**-అక్రమ నిర్మాణానికి అండగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి**



**శామీర్ పేట్, మార్చి 01,(ప్రజాజ్యోతి)**కీసర సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఉపేక్షించేదే లేదని, కొరడా ఝులిపిస్తామని గొప్పలు చెబుతున్న తూముకుంటలోని కథ రిసార్ట్స్ వెనుక అక్రమంగా నిర్మాణం చేపడుతున్న షెడ్డు కనబడడం లేదా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్ పేట్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తూముకుంట రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న కథ రిసార్ట్ వెనుక భారీ షెడ్ నిర్మాణం చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపడుతుండడం తో స్థానికులు అధికారుల పని తీరు పై విమర్శిస్తున్నారు. నియమాల ప్రకారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాణిజ్య షెడ్ లేదా ఇతర నిర్మాణాలు చేపట్టాలంటే టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయితే కీసర సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండానే నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. దీనికి కొందరు రాజకీయ నాయకులు, అధికారులు పరోక్ష సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**ఇంత జరుగుతున్నా పట్టించుకోరు**

రహదారి పక్కన పూరి గుడిసెలు వేసుకొని జీవనం సాగించే వారిపై విరుచుకుపడే అధికారులు....కళ్ల ముందు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా, నిర్మాణాలు చివరి దశకు వచ్చినా అధికారులు పట్టించుకోవటం లేదు. ఫిర్యాదులొస్తే కంటితుడుపు చర్యగా నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి మమ అనిపిస్తూ, షెడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవడంలో అధికారులు జంకుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కు రావాల్సిన ఆదాయానికి భారీ గండి పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

**అధికారులు చేయవలసిన పనులు**

అక్రమ నిర్మాణాలను ఆపే అధికారం ఉన్నా పనులు ఆపలేకపోవడం వెనుక ఎవరున్నారు అనేది తెలియాల్సివుంది. తూముకుంటలోని రాజీవ్ రహదారి పక్కనే షెడ్డు నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారుల కంటపడక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అధికారులు నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విదంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహామే లేదు. అయితే రాజకీయ ఒత్తిడుల కారణంగా కొన్ని సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీపీఓ శ్రీధర్ పేర్కొన్నారు. శామీర్ పేట్ డివిజన్ లో కొనసాగుతున్న నిర్మాణాలపై ఎంఎంసీ అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## కొండాపూర్ లోని సీఆర్ ఫౌండేషన్ లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

**- స్క్రీనింగ్ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** ముందస్తు గుర్తింపు మరియు పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధి ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి, కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ (సి ఆర్ ఎఫ్)లో సమగ్ర క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరం జరిగింది. సిఆర్ పాలీక్లినిక్, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మరియు గ్రేటర్ హైదరాబాద్ రోటరీ క్లబ్ సంయుక్త సహకారంతో ఈ శిబిరం నిర్వహించ బడింది. శిబిరాన్ని సిఆర్ పాలీక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె. రజని, సిఆర్ పాలీక్లినిక్ సీఈఓ డి. శ్రీనివాసరావు, సిఆర్ ఎఫ్ వృద్ధాశ్రమం డైరెక్టర్ విచెన్నకేశవరావు మరియు బసవతారకం ఆసుపత్రి నుండి సీనియర్ మెడికల్ కన్సల్టెంట్లు డాక్టర్ ప్రభాకర్-రేడియాలజిస్ట్, డి ఎం వో లు డాక్టర్ రేణుక, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అబ్దుల్ మేనేజర్ డాక్టర్ ప్రేరణ ప్రత్యేక సిబ్బందితో సహా ఇతర ప్రముఖుల ప్యానెల్‌తో కలిసి శిబిరం నిర్వహించబడింది. ప్రారంభోత్సవం సందర్భంగా,క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ముందస్తు గుర్తింపు అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మిగిలిపోయిందని ప్రముఖులు నొక్కి చెప్పారు. సమాజంలోని అత్యున్నత స్థాయి రోగనిర్ధారణ సౌకర్యాలు అందుబాటులో లేని నిరుపేద వర్గాలను చేరుకోవడానికి ఇటువంటి శిబిరాలు చాలా అవసరమని సి ఆర్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట రెడ్డి పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణ,ఆరోగ్యం పట్ల సమాజంలో పెరుగుతున్న ఆందోళనను ప్రతిబింబిస్తూ వైద్య శిబిరంలో గణనీయమైన సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. బసవతారకం ఆసుపత్రి అందించిన అధునాతన రోగనిర్ధారణ ప్రోటోకాల్‌లను ఉపయోగించి ప్రత్యేక వైద్య బృందాలు వివిధ రకాల క్యాన్సర్‌ల కోసం సమగ్ర స్క్రీనింగ్‌లను అందించాయి. సీనియర్ సిటిజన్లు, మధ్య వయస్కులైన వ్యక్తులతో సహా దాదాపు 130 మంది వ్యక్తులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో ప్రారంభ లక్షణాలతో గుర్తించబడిన వారికి తదుపరి మందులు ప్రత్యేక తదుపరి సంరక్షణ కోసం అవసరమైన సిఫార్సులు అందించబడ్డాయి. సిఆర్ పాలీక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ రజని, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ బృందం తీసుకువచ్చిన సాంకేతిక నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, కమ్యూనిటీ హెల్త్ చొరవలకు మద్దతు ఇవ్వడంలో వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు మరియు గ్రేటర్ హైదరాబాద్‌లోని కమ్యూనిటీ సర్వీస్ రోటరీ క్లబ్ డైరెక్టర్ ఎం. విజయ భాస్కర్‌కు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## వీరాంజనేయ స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవం

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో వచ్చే నెల మార్చ్ 25 26 తేదీలలో జరగనున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన శ్రీ వల్లభ మహాగణపతి మరియు శ్రీ వీరాంజనేయ స్వామి వాళ్లకు నిర్వహించిన ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పి. వి. ఎల్ నారాయణరావు, సెక్రటరీ ఎం. శ్రీనివాసులు, కోశాధికారి ఎం. లీలానాథ్ మరియు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మరియు తదితరులు ఉన్నారు.



## ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం హుడా కాలనీ లో నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 173 పూర్తి చేసుకుంది. 173వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 2900 వేల మంది పాల్గొన్నారు అని హోప్ పౌండేషన్ ల చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్షలు ఉచితం

### ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్. సీ. ఐ. కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నందు బసవతారకం ఇండో-అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్. బి. నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా మహిళలకు నిర్వహిస్తున్న పరీక్షల మీద డాక్టర్లను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి పరీక్షలు ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన బసవతారకం ఇండో-అమెరికర్ కాన్సర్ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు క్యాన్సర్ నివారణ,ముందస్తు గుర్తింపు మరియు అందుబాటులో ఉన్న చికిత్సా ఎంపికల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలు కీలకమైన ఆరోగ్య సంరక్షణ సమాచారాన్ని తరచుగా పొందలేని నిరుపేద వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటాయి అని అన్నారు. ఆరోగ్య సంరక్షణ సేవలకు అతీతంగా ఈ విస్తృతమైన సౌకర్యం విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తుంది మరియు సమగ్రమైన మరియు అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ నిర్ధారించడానికి అత్యంత నైపుణ్యం కలిగిన అంకాలజిస్టులు మరియు ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్,బి. ఎన్. రెడ్డి. నగర్. డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సత్తిరెడ్డి మరియు పలువురు డాక్టర్లు,కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంకితభావంతో సేవలందించిన డీఈ వేణుగోపాల్‌రావుకు ఘన సత్కారం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 28. (ప్రజా జ్యోతి):** తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) బోయినపల్లి డివిజన్ డీఈ వేణుగోపాల్‌రావు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, వేణుగోపాల్‌రావుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, అంకితభావంతో పనిచేసే అధికారులు సహచర ఉద్యోగులు, సిబ్బంది, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. విధినిర్వహణలో వినియోగదారులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా డీఈ వేణుగోపాల్‌రావు అందరి మన్ననలు పొందారని కొనియాడారు. విద్యుత్ శాఖలో అనేక సంవత్సరాల పాటు సమర్థవంతంగా సేవలందించిన వేణుగోపాల్‌రావు సేవలను ఈ సందర్భంగా అధికారులు స్మరించుకున్నారు. ఆయన పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కార్పొరేట్ స్థాయి వైద్యం: ఎమ్మెల్యే శ్రీగణేష్

### రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి లాల్‌బజార్‌కు చెందిన రమాదేవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని (నిమ్స్) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో, కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సంప్రదించారు. ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా, రమాదేవికి రూ. 2,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి) మంజూరైంది. శనివారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎల్ఓసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ కి ఘన సత్కారం

### --మీడియా ఐక్యత అభినందనీయం-
### -సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు



**ఉప్పల్, ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులను తెలంగాణ జాగృతి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు నూతన అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సమన్వయంతో పనిచేసి మీడియా ప్రతిష్ఠను పెంచాలని సూచించారు. క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాకేష్ గైకౌడ్, ఆర్. సాకూర్, హర్ష ఆస్థాన, ఆంజనేయులు, జె . సైదులు మరియు ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్లో భరత్ నగర్ లో సాగర్ గ్రామర్ హైస్కూల్ ఏర్పాటు చేసిన సైన్స్ లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం జరిగిన సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు, విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బాట్కిర్ ధన్నాగర్ స్వప్న ప్రభాకర్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, డానియల్ నాగరాజు విజయేందర్ రెడ్డి, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు

## శ్రీ చైతన్య తుర్కయంజాల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

### ప్రపంచం ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడానిక ి సైన్స్ దోహదపడుతుంది
### డి ఆర్ డి ఎల్ సైంటిస్ట్ పి. వెంకటేశ్వర్లు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** ప్రపంచం ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడానికి సైన్స్ మనకు సహాయపడుతుందని, మన జీవన నాణ్యతను మెరుగుపరిచే కొత్త సాంకేతికతలు మందులు ఇతర ఆవిష్కరణలకు అభివృద్ధి చేయడానికి సైన్స్ అనుమతిస్తుందని, సహజ ప్రపంచాన్ని మరియు దానిని మనం ఎలా రక్షించుకోవచ్చు అ- ర్థం చేసుకోవడానికి కూడా సైన్సు మనకు సహాయం పడుతుందని డి ఆర్ డి ఎల్ సైంటిస్ట్ పి. వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శమంతకమణి ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ డి ఎల్ సైంటిస్ట్ పి.వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మానవ మేధస్సును పెంపొందించేందుకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా



శ్రీ చైతన్య విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్ ను వారు తిలకించి అభినందించారు. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జితేందర్, పరిమళ, ప్రీతి, డీన్ నవ్య, జోనల్ పెట్ అయోధ్య, పెట్ అద్భుత కుమార్, ఏవో శేఖర్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంజయ్య నగర్ వాసులు రోడ్డు దాటలేక తీవ్ర ఇబ్బందులు

### - మెయిన్ రోడ్డుపై వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలి
### - అంజయ్య నగర్ డివిజన్ నాయకులు మోడల ఆంజనేయులు సాగర్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** సూరి లింగంపల్లి నియోజకవర్గంలోని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ మెయిన్ రోడ్డుపై, కొండాపూర్-- గచ్చిబౌలి ప్రధాన రహదారిపై పాదచారులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను అత్యవసర ప్రాధాన్యతపై నిర్మించాలంటూ అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు,ప్రతిరోజు సుమారు గ పది వేల అయిదు వేల సాఫ్ట్ వేర్ ఉద్యోగస్తులు,రహదారి దాటడం కష్టసాధ్యంగా మారిందని, ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, బంజారా నగర్ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రతిరోజూ రహదారి దాటే సమయంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవల ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ప్రణాళికలు ఉన్న నేపథ్యంలో,ఆ పనులతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని కూడా కలిపి చేపట్టాలని కోరారు. ఒకవేళ రోడ్డు విస్తరణ పనులు ఆలస్యమైతే, ప్రజల భద్రత దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అత్యవసరంగా ముందుగా చేపట్టాలని ఆయన అధికారులను అభ్యర్థించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ స్థల పరిశీలన నిర్వహించి, వీలైనంత త్వరగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి నరసింహ,సంతోష్, స్వామి,బాలపీర్ సాగర్, రాజేందర్ రెడ్డి, రాజు,గురు స్వామి,వీరేష్, విజయేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల ప్రభుత్వ పాఠశాలలో 'మాక్ పార్లమెంట్'

### విద్యార్థుల అలౌకిక ప్రదర్శన
### స్పీకర్‌గా శ్రీనేత్ర
### ప్రధానమంత్రిగా తడక చరణ్ తేజ

**మహేశ్వరం, ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో శనివారం విద్యార్థులతో 'మాక్ పార్లమెంట్' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాల తయారీ, పార్లమెంటరీ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగింది. ?వివిధ పాత్రల్లో మెరిసిన విద్యార్థులు ?ఈ నమూనా పార్లమెంటులో విద్యార్థులు వివిధ కీలక బాధ్యతలను స్వీకరించి, ఆయా పాత్రల్లో ఒదిగిపోయారు. స్పీకర్‌గా శ్రీనేత్ర ప్రధానమంత్రిగా తడక చరణ్ తేజ?విద్యాశాఖ మంత్రిగా వాసవి, ?ఆర్థిక శాఖ మంత్రిగా: తన్వి,?రైల్వే శాఖ మంత్రిగా హర్షిత, హోం శాఖ మంత్రిగా యాస్మిన్, ప్రతిపక్ష నేతగా శ్రీ మేఘన ఇతర విద్యార్థులు మంత్రులుగా, సభ్యులుగా తమ పాత్రలను అద్భుతంగా పోషించి సభను




రక్తికట్టించారు. నాయకత్వ లక్షణాలు పెంచేందుకే?పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రఘు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భయం పోవడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు ప్రజాస్వామ్యంపై గౌరవం పెరుగుతాయని పేర్కొన్నారు. చట్టసభలు ఎలా పనిచేస్తాయో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఇది ఒక మంచి వేదిక అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు మంజుల ఇతర ఉపాధ్యాయ బృందం దగ్గరుండి పర్యవేక్షించి దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఘనంగా పివి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**మేడ్చల్,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శంకరయ్య హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం ఎంఈఓ శంకరయ్యను పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ కృత్యాలను ఆయన నిశితంగా పరిశీలించారు. విద్యార్థులు చేసిన కృత్యాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం వారు మాట్లాడుతూ ?భారతదేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ తన అద్భుతమైన ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ ను ప్రపంచానికి చాటిచెప్పిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి 28న మనం జాతీయ సైన్స్ దినోత్సవం' జరుపుకుంటాము అని తెలియజేశారు.?1928 ఫిబ్రవరి 28న సి.వి. రామన్ కాంతి పరిక్షేపణం గురించిన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారని,ఈ ఆవిష్కరణకు గానూ ఆయనకు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని అన్నారు.విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ పొందిన మొదటి భారతీయుడు, ఆసియా ఖండపు మొదటి వ్యక్తి సర్ సివి రామన్ అని కొడియాడారు. ఆయన గౌరవార్థం 1986లో భారత ప్రభుత్వం ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు.దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని, కొత్త ఆవిష్కరణలను ప్రదర్శించడం నేటి యువత లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించాం ం.విజ్ఞాన శాస్త్రం అంటే కేవలం ప్రయోగాలు చేయడం మాత్రమే కాదు, ప్రకృతి రహస్యాలను ఛేదించే నిరంతర అన్వేషణ అని తెలిపారు. అదేవిధంగా ?సైన్స్ అనేది ఒక సబ్జెక్టు మాత్రమే కాదు, అది ఒక ఆలోచనా విధానం అని,మూఢనమ్మకాలను పక్కన పెట్టి, ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించడమే సైన్స్ దినోత్సవం యొక్క అసలైన సందేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, అకాడమిక్ ఇంచార్జ్ అనిత ప్రియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పరిశోధనలో మహిళలు ముందుండాలి సాధికారత దిశగా అడుగులు వేయాలి

**-డా.వై. కళ్యాణలక్ష్మి**



**ఉప్పల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** విజ్ఞజన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో జాతీయ విజ్ఞన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అధ్యాపకులు డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ లు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా..ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ .సత్యనారాయణ సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర సహ ఆచార్యులు డా.వై .కల్యాణ లక్ష్మి, ధ్వన్యనుకరణ కళాకారులు శివ బావరి హాజరయ్యారు. ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్ .సత్యనారాయణ మాట్లాడుతూ అంధ విశ్వాసాలు వదలి విజ్ఞన వీధుల వైపు ప్రయాణించాలని కోరారు. విజ్ఞన శాస్త్ర స్వభావాన్ని విడమరచి బోధించారు. విస్తరణలో మహిళలు అనే అంశంపై డా.కళ్యాణలక్ష్మి ప్రసంగించారు. ఈ రంగంలో మహిళల పురోగతిని కాంక్షించారు. పరిశోధన, సాధికారత వైపు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంకి పలువురు ప్రముఖులు హాజరైతే ఎలా మాట్లాడేవారు తెలుపుతూ వారి గొంతుకలను అనుసరిస్తూ ప్రముఖ ధ్వన్యనుకరణ కళాకారులు శివ బావరి ప్రదర్శన చేశారు.ఈవారంలో జరిగిన క్విజ్, పోస్టర్ ప్రదర్శన, మోడల్ ప్రదర్శనలలో విజేతలకు భౌతిక శాస్త్ర విభాగం తరపున నగదు బహుమతులు, జ్ఞపికలు, ప్రశంసాపత్రాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో విజ్ఞన శాస్త్ర విభాగాల మహిళా అధ్యాపకులు విద్యవిషయక సమన్వయకర్త కె.గీత, డా.యమునా రాణి , స్రవంతి, అనురాధలను సన్మానించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్, డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు, అనూష తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు గాత్రిని, నందకిషోర్ లు పాటలతో అలరించారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి:



**-డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం ఏ మాలిక్**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజ్ఞానోత్సహాంతో**

**జాతీయ విజ్ఞాన దినోత్సవం**

**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఏ మాలిక్ అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో విజ్ఞాన పరికరాల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రాసక్తి రగిలించేలా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం.ఏ. మాలిక్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, పరిశోధనా దృక్పథంతో శాస్త్రాన్ని అభ్యసిస్తే సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు సాధ్యమవుతాయని తెలిపారు. ఫిజిక్స్ విభాగం ఆప్టికల్ బెంచ్, విద్యుత్ వలయాలు, మల్టీమీటర్ వంటి పరికరాలను ప్రదర్శించి కాంతి ప్రతిఫలనం, ప్రతిసరణ సూత్రాలను వివరణాత్మకంగా వివరించింది. కెమిస్ట్రీ విభాగం ఆమ్ల--క్షార చర్యలు, టిట్రేషన్ విధానం, పిహెచ్ సూచికల రంగు మార్పులను చూపిస్తూ ప్రయోగాలు నిర్వహించింది. బోటనీ విభాగం సూక్ష్మదర్శిని ద్వారా మొక్కల అంతర్గత నిర్మాణాన్ని చూపించగా, ఔషధ మొక్కల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జూలజీ విభాగం జంతువుల అవయవ నిర్మాణ నమూనాలు, పరిణామ క్రమ చార్టులతో సందర్శకులను ఆకట్టుకుంది. డా. ఎన్. తులసి, ఎల్. విష్ణుప్రియా, డా. రఫియా సుల్తానా, డా. రవిబాబు పర్యవేక్షణలో విద్యార్థులు చురుకుగా పాల్గొని నమూనాలు, చార్టులు సిద్ధం చేసి శాస్త్రీయ పరికరాల పని విధానాన్ని సమగ్రంగా వివరించారు. విజ్ఞాన దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని బలపరిచాయని కళాశాల వర్గాలు పేర్కొన్నారు.

## చేవెళ్ల ఆర్డీవోకు శాలువాతో సన్మానం

**-సన్మానించిన మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె. పార్థసింహారెడ్డిని శనివారం ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి (మాజీ సర్పంచ్), కృష్ణా నాయక్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకుడు అత్తెల్లి రవీందర్‌రెడ్డి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చేవెళ్ల అభివృద్ధికి ఆర్డీవో సమన్వయంతో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్డీవో కె. పార్థసింహారెడ్డి ప్రజాప్రతినిధుల అభినందనలకు కృతజ్ఞతలు తెలుపుతూ, పారదర్శకతతో సేవలందిస్తానని తెలిపారు.

## దేవస్థానం షాపుల బహిరంగ వేలం



**చేవెళ్ల, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని షాపులను బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వనున్నట్లు దేవస్థానం ఈవో నరేందర్ ఆలయ ధర్మకర్త వామన చారి ప్రకటించారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. దేవస్థానం ఆవరణలో ఉన్న భూమి సర్వే నెంబర్ 6/2 శంకర్పల్లి రోడ్డుకు గల కాళీ స్థలం 1000 చదరపు గజము గల ఒక షాప్, 300 చ గజముల మూడు షాపులు, 200 చ గజముల పది షాపులను మూడు సంవత్సరాల కాలానికి లీజుకు ఇవ్వనున్నారు. లీజు గడువు 01-05-2026 నుంచి 30-04-2029 వరకు ఉంటుందని పేర్కొన్నారు. వేలం ప్రక్రియ మార్చి 12న ఉదయం 11 గంటలకు దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించనున్నారు. టెండర్ దరఖాస్తు పత్రాలు రూ. 20కు కార్యాలయంలో లభ్యమవుతాయని తెలిపారు. ఆసక్తి గల వారు నిర్ణీత తేదీన హాజరై వేలంలో పాల్గొనాలని అధికారులు సూచించారు. ఇతర వివరాలకు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**మల్కాజ్‌గిరి కమిషనరేట్ రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ డీ. మాన్ సింగ్**




**ఉప్పల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గంలోని చిల్కానగర్ డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, వాహనం యొక్క కండిషన్ చూసుకోవడం, నిర్దేశించిన వేగంలో ప్రయాణించాలని సూచించారు. 100% ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చిలుకానగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ అక్కిటి ఆగం రెడ్డి నల్లవల్లి మహేందర్, మంచాల రఘు, శ్రీరాములు, అమర్, కూరేలి యాదగిరి, కొండ్ర రాములు, రామ్ చర్ల బలరాం, పల్నాటి కిష్టయ్య , మారపాక నాగయ్య, పల్నాటి డేవిడ్, జెర్రిపోతుల చంద్రయ్య, పల్నాటి రమేష్ ,పగడం రాంనర్సయ్య, జంగన్న, జగదీష్, నా రోజు రాధాకృష్ణ, శివ, సోను, చింటూ, నరేష్, , కనుకుంట్ల రవి, కనుకుంట్ల స్వామి, పల్నాటి లోకయ్య, చుక్క పరశురాం, కిరణ్, సోనా, సందీప్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఆక్రమదారుల చెర నుండి నక్షబాటను కాపాడండి

## నక్కలపల్లి ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్



**మొయినాబాద్ : ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** నక్కలపల్లి నుండి హైతాబాద్ వెళ్లే నక్షబాటను తక్షణమే సర్వే చేసి అధికారిక హద్దులు నిర్ణయించాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు. ఈ మేరకు నక్కలపల్లి గ్రామ ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ వినోద్ గారికి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, నక్షబాటపై కొంతమంది ఆక్రమణదారులు కంచెలు వేసి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే విద్యార్థులు, అత్యవసర సేవల వాహనాలు కూడా ఈ మార్గాన్ని ఉపయోగించడంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న పాత బాటను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. వినతిని స్వీకరించిన డిప్యూటీ తహసిల్దార్ వినోద్ గారు సానుకూలంగా స్పందించి, విషయాన్ని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి మండల సర్వేయర్‌కు తక్షణ ఆదేశాలు జారీ చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్‌తో పాటు నాయకులు కాజా పాషా, భాను గౌడ్, గౌరీ శ్రీకాంత్, మంగళారం నవీన్, మంగళారం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు త్వరితగతిన సర్వే పూర్తి చేసి నక్షబాటను ఆక్రమణల నుంచి విముక్తి చేయాలని కోరుతున్నారు,

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు

## నాచారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్

## ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి** త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల కొరకు సిద్ధమైన విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శనివారం నాచారం డివిజన్లోని ప్రభుత్వ ప్రైవేటు స్కూల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలంతా బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు నీ పాఠశాల గురువులకు మన ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేస్తున్న సాయి జన్ శేకర్ ను అభినందించారు. కాబోయే రోజుల్లో పిల్లలు బాగా చదివి ఎంబీబీఎస్ ర్యాంక్ కనుక సాధిస్తే స్పష్టంగా ఐదు సంవత్సరాలు చదివిపిస్తానని ఇప్పటికే సుమారు రెండు వందల మందికి ఫీజులు చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 283 డివిజన్ బి .జె .ఆర్ నగర్ వాసులు శ్రీమతి ఎం.డి నూర్జహాన్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 1,75,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 1,75,000/- (ఒక లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు ) సీఎంర్ఫ్ - లోక్ మంజూరి పత్రాలను ఎం.డి నూర్జహాన్ కు ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దుర్గయ్య నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

## - సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి.

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి )** భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తలాపూర్ మండలం మాజీ సాయం కార్యదర్శి దళిత కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ దుర్గయ్య గారి మృతదేహానికి నేడు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేసి వారి మృతి పార్టీకి మరియు వారి కుటుంబానికి ప్రజలకు తీరని లోటని, తండ్రి నుండి వారసత్వంగా పార్టీలో పనిచేసే అనేక పదవులను అనుభవించి నిత్యం పేద ప్రజల కోసం సాయపడేవాడని, దుర్గయ్య మృతితో పేద ప్రజలకు తీరని నష్టమని అలాంటి మంచి మనిషిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. స్మశాన వాటిక కు పేదవాళ్లు వస్తే అది తక్కువ ఖర్చులతో దాహన సంస్కారాలను చేసి ప్రజల దగ్గర ఎలాంటి ఆర్థిక ఇబ్బందులను గురి చేయకపోయేవాడని చుట్టుపక్కల వాళ్లందరూ దుర్గయ్య పై మంచి అభిప్రాయం ఉండేదని అలాంటి వ్యక్తి ఆరోగ్యం పైన శ్రద్ధ చూపకపోవడం వల్ల అనారోగ్యంతో మృతి చెందడం తీరని బాధని వారికి వారి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి,సాయిలు



గౌడ్,ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలిఅధ్యక్షులు ప్రవీణ్,బాబు యువజన కార్యదర్శి వెంకటేష్ సిపిఐ నాయకులు సాధనంద్, నర్సింహారెడ్డి, సాయిలు, వెంకటేష్,సహదేవ రెడ్డి,మహిళా సమాఖ్య అధ్యక్షులు హైమావతి, సత్యవతి, మహేశ్వరి,డేనియల్, నర్సయ్య,యదన్న,రవి,నాగేష్,శ్రీనివాస్ చారీ,శ్రీనివాస్ లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు జండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

## - ఇంటర్ విద్యార్థులకు కరపత్రాలు అందించి వినూత్న ప్రచారం చేస్తున్న డిగ్రీ కళాశాల సిబ్బంది



**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, డిజిటల్ తరగతులు, ఆధునిక ప్రయోగశాలలు మా కళాశాలలో ఉన్నాయి.. మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌ను పెంచేందుకు సిబ్బంది వినూత్న కార్యక్రమం చేపట్టారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండంటూ వినూత్నంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు కరపత్రాలను అందజేస్తూ కళాశాల అధ్యాపకులు సిబ్బంది కోరారు. చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు రాసి బయటకు వచ్చిన విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేస్తూ తమ కళాశాలలో చేరాలంటూ ప్రచారం చేశారు. కళాశాలలో గల ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేస్తూ అడ్మిట్ కావాలని సూచించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, ఆధునిక విద్యా సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక వర్గం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు, భవిష్యత్ ఉద్యోగావకాశాలపై అధ్యాపకులు సమగ్రంగా వివరించారు. అదేవిధంగా దోస్త్ పోర్టల్ ద్వారా ప్రవేశ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో దశలవారీగా తెలియజేశారు. ఆన్‌లైన్ నమోదు, వెబ్ ఆప్షన్ల నమోదు, ధృవపత్రాల ధృవీకరణ, సీట్ల కేటాయింపు విధానం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకత్వం ఇచ్చారు. కార్యక్రమానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. డిగ్రీలో చేరేందుకు అనేక మంది ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఉన్నత విద్యపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడిందని వెల్లడించారు.

# ఘనంగా గౌతమ్ మోడల్ స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు..

**కుషాయిగూడ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా గౌతమ్ మోడల్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పోను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డి విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి అభినందించారు. విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక నమూనాలు, సామాజిక అవగాహనను ప్రతిబింబించే ప్రాజెక్టులు ప్రేక్షకులను మెప్పించాయి. విద్యార్థుల ఆత్మవిశ్వాసభరిత ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సిఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఏడాది సైన్స్ ఎక్స్‌పో నిర్వహించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎంవీ శేషుకుమారి మాట్లాడుతూ, విద్యతో పాటు శాస్త్రీయ, శారీరక మరియు మానసిక వికాసానికి పాఠశాల



ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, వైస్ ప్రిన్సిపల్ గీత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాకారం జాగీర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశగా అడుగులు

## -దశలవారీగా సమస్యల పరిష్కారం -

## -సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్

**మొయినాబాద్ : ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, 1 వ వార్డు కొంతం నాగేశ్వర్ రెడ్డి,వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించారు. గ్రామంలోని అండర్ డ్రైనేజ్‌లో మురుగు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఉదయం సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో కలిసి పరిశీలించి సమస్యను పరిష్కరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ సమస్య తలెత్తడంతో ఉపాధ్యాయులు తెలియజేయగా, సాయంత్రం లోపలే మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యం కల్పించారు. ఇదే సమయంలో గ్రామంలో కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ పనుల కారణంగా వాటర్ పైప్‌లైన్ దెబ్బతిని నీటి సరఫరా నిలిచిపోయింది. వెంటనే స్పందించిన సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ ద్వారా తాత్కాలికంగా ప్రజలకు తాగునీటి సరఫరా నిర్వహించారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులు, గ్రామస్తుల సహకారం అవసరమని ఆయన కోరారు,



# భక్తుల కంటతడి మధ్య సౌందర్యరాజన్‌కు అంతిమ వీడ్కోలు

**- చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రాంగణం జనసంద్రమ్ ప్రముఖుల నివాళులు**





**మొయినాబాద్ : ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** దేవాలయ పరిరక్షణలో విశిష్ట సేవలు అందించిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు ప్రొఫెసర్ సౌందర్య రాజన్ అంత్యక్రియలు శనివారం వేలాది మంది భక్తులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. శుక్రవారం మధ్యాహ్నం ఆయన మృతి చెందడంతో చిలుకూరు గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో విషాద వాతావరణం నెలకొంది. శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు మంత్రోచ్చారణల నడుమ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సౌందర్య రాజన్ దేవాలయ అభివృద్ధి, సంప్రదాయ పరిరక్షణలో చేసిన కృషిని భక్తులు స్మరించుకున్నారు. దేవుని వెంకటాపూర్ బాలాజీ టెంపుల్ ఆవరణలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరి నివాళులు అర్పించారు. జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పుష్పగుచ్ఛాలు సమర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హాజరై సంతాపం వ్యక్తం చేశారు. భారీగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మొయినాబాద్ పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం సజావుగా ముగియడంతో భక్తులు సౌందర్య రాజన్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# .పీర్జాదిగూడలోని శ్రీ సాయి రామ ఆర్టీసీ కాలనీ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం కాంటిలివర్ స్పమ్ పోల్ పద్ధతిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**



**ఉప్పల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడ, శ్రీ సాయిరామ ఆర్.టి.సి కాలనీలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీవాసులు నాయకుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు ?శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో తక్కువ ఎత్తులో (లొ హేఈఘ్ట్ ) ఉండటం వల్ల ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో, ఇప్పుడు అత్యాధునిక "కాంటిలివర్ స్పమ్ పోల్" (కాంటీలివర్ స్పున్ పోల్ ) పద్ధతిలో ఎత్తులో కొత్త సెటప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే దీనివల్ల విద్యుత్ సరఫరా 3-ఫేస్ (3-ప్రాష్ఘుంవ) కు కన్వర్ట్ చేసారని, కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు ఇకపై ఉండవని ఆయన పేర్కొన్నారు. ?అదేవిధంగా, 3 ఫేస్ లైన్ కాలనీలోని వినాయకుడి మండపం వద్ద ఉన్న విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్ల వల్ల తరచూ అంతరాయం కలుగుతోందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన తుంగతుర్తి రవి,వెంటనే స్పందించి 3ఫేస్ లైన్ మరియు అస్త వ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లను సరి చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ అధికారులు డీఈ (ఐజు) లింగయ్య,ఏడీ (ూఇ) విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ (ూజు) సత్యనారాయణ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రావు, లైన్ మెన్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, జీవీ వెంకటేష్, కాంట్రాక్టర్లు రవి, నరేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రతీక్ మరియు ప్రేమ్ రాజ్, రమేష్, శ్రీకాంత్, కాశీనాథ్, ప్రసాద్, మల్లయ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో విశాఖ శారద పీఠం ట్రస్ట్ కు రెండు ఎకరాల భూమి కేటాయింపు

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భూమి కేటాయించాం**

**- శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** విశాఖ శారదా పీఠం ట్రస్టుకు శంషాబాద్ లో రెండు ఎకరాల స్థలం కేటాయించినట్లు తహసిల్దార్ రవీందర్ దత్ పేర్కొన్నారు.
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. అయితే,రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్లోని న్యూ పోలీస్లో విశాఖ శారద పీఠం కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి కేటాయించడంతో అక్కడ ఆలయం నిర్మించారు. నిత్యం పూజలు జరుపుతున్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిత్యం వందలాది మంది భక్తులు అక్కడికి వస్తున్నారు. అయితే సదరు భూమిని తెలంగాణ ప్రభుత్వం వాటర్ పార్క్ కోసం కేటాయించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు శనివారం రెవెన్యూ, పోలీసు అధికారులు భారీగా అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో మాజీ మంత్రి హరీష్ రావు అక్కడికి చేరుకొని ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట కోకాపేట నియో పోలీస్లోని భూమికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని హెచ్ఎండిఏకు చెందిన లేఔట్ లో సర్వే నంబర్ 725/19లో 2 ఎకరాల భూమిని శారద పీఠం ట్రస్ట్ కు కేటాయించినట్లు శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అతి త్వరలో శారద పీఠం ట్రస్టుకు భూమిని అప్పగించి నిర్వాహకులకు హద్దు బందులు చూపిస్తామని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ వివరించారు.

## రాధికా హైస్కూల్‌లో 'ఎడ్యుఫెయిర్--2026' వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది..



**కాప్రా, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** స్థానిక రాధికా హైస్కూల్‌లో నిర్వహించిన "ఎడ్యుఫెయిర్--2026" వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్ఐ నిర్మాల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, మోడల్స్, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ మరియు శక్తి వనరుల సంరక్షణపై చేసిన ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక, సలహాదారు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం

**- ఎక్సైజ్ సూపరింటెండెంట్ భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి**



**శామీర్ పేట్, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** అన్నదానం మహా పుణ్య కార్యమణి మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి అన్నారు. శనివారం ఉద్దెమర్రి పరిధిలో ని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి దంపతులు వారి కుమార్తె గౌతమి ప్రియా జన్మదినం సందర్భంగా శనివారం స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దాతలను ఆలయ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మరియు నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్ల ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్,వెంకటగిరి ప్రసాద్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుపురం యూరోకిడ్స్‌లో రంగుల హరివిల్లు...

**- ఘనంగా ప్రథమ వార్షికోత్సవం..**



**కాప్రా, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** అనుపురం కాలనీలోని యూరో కిడ్స్ ప్లే స్కూల్ 2025--26 విద్యా సంవత్సర ప్రథమ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. రాధిక థియేటర్ రోడ్డులోని పరివార్ బాంకెట్ హాల్‌లో జరిగిన ఈ వేడుకలు చిన్నారుల కేరింతలతో సందడిగా మారాయి. ప్రిన్సిపల్ జె. నాగపూజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల వేషధారణలతో నృత్యాలు, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఆటలతో కూడిన అభ్యాస విధానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ప్రదర్శనలు తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేశాయి. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, అనుభవాత్మక విద్య ద్వారా చిన్నారుల సర్వతోముఖాభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా శోభరాణి, పూజ, గాయత్రి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026--27 విద్యా సంవత్సరానికి నూతన ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ నాగపూజ వెల్లడించారు

# చేవెళ్ల మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం





**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డిలను శనివారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, కౌన్సిలర్ ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా సేవలందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అత్తెలి రవీందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు అశోక్, అత్తెలి నరేందర్, రమణ రెడ్డి, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు

## ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి విద్య,వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి శుభోదయం కాలనీలోని ఎస్ ఆర్ డి జి స్కూల్లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి మాట్లాడుతూ చిన్నారులు చిన్నతనం నుండి ఆసక్తి చూపుతున్న రంగాలలో వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ డి జి స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ అభినందనీయం... పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి

## -రెయిన్బో పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** సైన్సె ఫెయిర్ లో విద్యార్థులు చేపట్టిన వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు అభినందనీయమని పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. బస్తీ లోని రెయిన్బో హై స్కూల్ లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనను తిలకించిన చంద్రారెడ్డి సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న వైజ్ఞానిక నైపుణ్యాలను వెలికి తీసే ఆస్కారం ఉందన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణిస్తూ తల్లిదండ్రులకు, గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడంతో పాటుగా దేశానికి ఉపయోగపడేలా తయారు కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో నేతలు వెంకటేష్, వనం ఆంజనేయులు, కనకా రెడ్డి, శంకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో అపోలో ఫార్మసీ వెయ్యి స్టోర్ల మైలురాయి

**-హైదరాబాద్‌లో ఈ స్టోర్‌ను ప్రారంభించిన ఉపాసన కామినేని కొణిదెల**

**-తెలంగాణలో 33 జిల్లాల్లో 1000 స్టోర్లు**

**-50,000 పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు**

**-ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు**

**-10,000 మందికి పైగా ఉద్యోగులు**

**-25 లక్షల మంది 24/7 వినియోగదారులు**

**-రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లకు ప్రణాళికలు**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్ 'అపోలో ఫార్మసీ' తెలంగాణాలో తన 1,000వ స్టోర్ మైలురాయిని చేరుకుంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల ప్రారంభించారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో అపోలో ఫార్మసీ తన కార్యకలాపాలను విస్తరించింది. రిటైల్, డిజిటల్, సప్లై చైన్ విభాగాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. ఈ నెట్‌వర్క్ ద్వారా 50,000 పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఇరవై ఐదు లక్షల మంది 24/7 వినియోగదారులు ఉన్నారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు అందిస్తోంది. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఉపాసన కామినేని కొణిదెల మాట్లాడుతూ అత్యధిక స్టోర్లు 24 గంటల పాటు పని చేస్తాయన్నారు. అన్ని జిల్లాల్లోనూ మందుల హోమ్ డెలివరీ సదుపాయం కలదన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో కూడా అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా విస్తరణ చేపట్టామన్నారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లను అందిస్తోందని చెప్పారు. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ విజయం నాణ్యమైన ఆరోగ్య సేవలను అందరికీ చేరువ చేయాలన్న మా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కుటుంబాలు, కమ్యూనిటీలు తమ సొంతంగా భావించే ఒక నమ్మకమైన ఫార్మసీ వ్యవస్థను నిర్మించడమే మా లక్ష్యమన్నారు. అపోలో ఓమ్నీ ఛానల్ ప్లాట్‌ఫారమ్ 'అ-పోలో 24/7' ద్వారా ప్రజలు తమ ఇంటి వద్దే సమగ్ర వైద్య సేవలను పొందవచ్చన్నారు. ఇందులో అపోలో వైద్యులతో టెలీ-కన్సల్టేషన్లు (వీడియో కాల్ ద్వారా సలహాలు), డయాగ్నస్టిక్ సేవలు, ప్రత్యేక ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# అల్వాల్ మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే

## -కుట్టు మిషన్ కనిపెట్టిన "విలియమ్స్ హోవే" జయంతి



**అల్వాల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** మేరు సంఘం తెలంగాణ జోన్ ఆధ్వర్యంలో అల్వాల్ లోతుకుంట వారి కార్యాలయంలో "టైలర్స్ డే" ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా కుట్టు మిషన్ కనిపెట్టిన "విలియమ్స్ హోవే" జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు టైలర్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మేరు కులస్తులు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడి ఉన్నారని వారికి ప్రభుత్వ పరంగా 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయి కాబట్టి హెల్త్ కార్డులు ఇవ్వాలని, త్వరలో మేరు కార్పొరేషన్కు పూర్తి పాలకవర్గాన్ని నియమించి వాటికి నిధులు విడుదల చేసి టైలర్ వృత్తి చేస్తున్న వారికి ఆర్థిక సహకారం అందించాలని, అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న ఇండ్ల పథకంలో మేరు వారికి ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థలలో కుట్టుకు సంబంధించిన యూనిఫామ్ లు కుట్టడానికి మా వారికి అవకాశం ఇవ్వాలని, అధునాతన కుట్టు మిషన్లు మేరు వారికి ఉచితంగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి బాలయ్య, రామగిరి గోపాల్, కార్యదర్శులు కీర్తి గణేష్, రాపర్తి కరుణాకర్, రామగిరి బిక్షపతి, రాచర్ల వినోద్, మరియు మలుగూరి శ్రీనివాస్, పోల్కం రంగారావు, సోమ కొండయ్య, రామగిరి ప్రభాకర్, మునిగాల కృష్ణ, తాళ్ల యాదగిరి, ఓంకార్, రామగిరి దశరథ్, ఓదెల శంకర్, రామగిరి శ్రీనివాస్,కీర్తి రామచందర్,మాడిశెట్టి సాయి తేజ, కొట్టూరు మనోహర్, తదితరులు పాల్గొన్నారు. విన్నవించుకున్నారు.

# బాలానగర్ పోలీస్ సిబ్బందికి బీమా, పొదుపు మార్గాలపై అవగాహన



**-విధి నిర్వహణలో ప్రమాదాలు చోటు చేసుకుంటే బీమ పాలసీలు కుటుంబానికి కొండంత అండగా ఉంటుంది**

**-బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**బాలానగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజల రక్షణ కోసం పాటుపడే పోలీసుల సామాజిక భద్రతే ధ్యేయంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పోలీస్ సిబ్బందికి పర్సనల్ లైఫ్, యాక్సిడెంటల్, మెడికల్ ఇన్సూరెన్స్‌తో పాటు పొదుపు మార్గాలపై ఆర్థిక సలహాదారు రమేష్ బోయ్య సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్ బోయ్య, వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలో జీవిత బీమా పోషించే కీలక పాత్రను వివరించారు. కుటుంబ బాధ్యతలు, ఆదాయం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సరైన ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ఎలా ఎంచుకోవాలో సిబ్బందికి వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభించే టర్మ్ ప్లాన్ల గురించి, క్లెయిమ్ ప్రక్రియలు, పన్ను ప్రయోజనాల (టాక్స్ బెనిఫిట్స్) గురించి ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలు లేదా అనారోగ్య సమస్యల సమయంలో బీమా పాలసీలు కుటుంబానికి కొండంత అండగా నిలుస్తాయని సీఐ పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు.

# హర్దీప్ సింగ్ పూరి వెంటనే రాజీనామా చేయాలి శ్రీజ్యోతి భీమ్ భరత్

## -గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన సంతకాల సేకరణ ప్రారంభం



**మొయినాబాద్ :ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్: ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం గాంధీభవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశం మరియు నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ కేంద్ర పెట్రోలియం, గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ బృందం కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేసిందని ఆమె అభినందించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఐక్యంగా పనిచేసి గెలుపు సాధించాలని పిలుపునిచ్చారు. జెఫ్రీ ఎప్స్టీన్ వ్యవహారంపై మాట్లాడుతూ, ఎక్స్టీన్ ఫైల్స్‌లో కేంద్ర మంత్రికి సంబంధించిన ప్రస్తావనలు ఉన్నాయని ఆరోపించారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని, చిన్నారులపై జరిగిన లైంగిక దాడులకు న్యాయం చేయాలని మహిళా కాంగ్రెస్ తరఫున డిమాండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలు ఉన్న వ్యక్తికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మద్దతు ఇవ్వడం సరికాదని విమర్శించారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ బృందంపై జరిగిన అరెస్టులను ఖండిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో హర్దీప్ సింగ్ పూరి రాజీనామా కోరుతూ సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. జిల్లాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మార్చి 1 నుంచి 4 వరకు జిల్లాల్లో ప్రెస్ మీట్లు, మార్చి 5 నుంచి 7 వరకు బ్లాక్ డ్రెస్సులతో పాదయాత్రలు, బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు, దిష్టిబొమ్మ దహనాలు నిర్వహించనున్నారు. మార్చి 8న క్యాండిల్ ర్యాలీ, మార్చి 9-10 తేదీల్లో ఢిల్లీలో పార్లమెంట్ ఘెరావ్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ

## -చందానగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐ గణపురం శ్యాం ప్రసాద్ ను సన్మానించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేసి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. శనివారం పదవీ విరమణ చేసిన వారిలో.. చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ గణపురం శ్యామ్ ప్రసాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కె.నాగేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కొండా సత్యనారాయణ గౌడ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ చిర్రా సత్యనారాయణ ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో నిస్వార్థ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారుల అనుభవాలను పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చేసే త్యాగాల వెనుక వారి కుటుంబ సభ్యుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో పోలీస్ శాఖకు



అవసరమైనప్పుడు రిటైర్డ్ ఉద్యోగులు వారి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్.రెహ్మాన్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, ఏఓ అడ్మిన్ జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ రక్షణ సామర్థ్యాలకు బలమైన అడుగు..

## మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో సీసీపీటీ వాహనం ఏహెచ్ఎస్పీ బదిలీ..



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** స్వదేశీ రక్షణ ఉత్పత్తుల అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా, క్యారియర్ కమాండ్ పోస్ట్ ట్రాక్డ్ (సీసీపీటీ) వాహనానికి సంబంధించిన అథారిటీ ఆఫ్ హోల్డింగ్ సీల్డ్ పర్టిక్యులర్స్ (ఏహెచ్ఎస్పీ) అధికారిక బదిలీ కార్యక్రమం ఫిబ్రవరి 27న మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో నిర్వహించారు. ఈ సీసీపీటీ వాహనాన్ని కాంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ రూపకల్పన చేసింది. ఇది స్వీయ చోదక ఆర్టిలరీ గన్ల సమర్థ వినియోగానికి కమాండ్ వాహనంగా పనిచేస్తుంది. భారత సైన్యం అవసరాలకు అనుగుణంగా బీఎంపీ--2 విస్తరించిన చాసిస్‌పై అభివృద్ధి చేసిన ఈ వాహనం, ముందువరుస ప్రాంతాల్లో కె--9 వజ్రా స్వీయ చోదక గన్లతో సమన్వయంగా పని చేయగలదు. ఏహెచ్ఎస్పీ బాధ్యతను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అష్యూరెన్స్ ఆధ్వర్యంలోని కంట్రోలరేట్ ఆఫ్ క్వాలిటీ అష్యూరెన్స్ (ఇన్ఫెంట్రీ కాంబాట్ వెహికిల్స్) కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో, డీజీక్యూఏ, మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మరియు భారత సైన్యానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీసీపీటీ లో సమగ్ర కమాండ్, కంట్రోల్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థ (ఐ--త్రి--క్యాట్) అమర్చబడింది. ఇది రెజిమెంటల్ మరియు బ్యాటరీ స్థాయిలో కమాండ్ పోస్ట్‌గా వినియోగించుకునేలా రూపొందించబడింది. డ్రైవర్, గన్నర్‌తో పాటు ఏడుగురు సిబ్బంది సౌకర్యవంతంగా ప్రయాణించే విధంగా వాహనం రూపకల్పన చేశారు. ఈ బదిలీతో మార్చి 2026 నాటికి 41 ఉత్పత్తి వాహనాలను సర్వీసులకు అందించే ప్రక్రియ సులభతరమవుతుంది. స్వదేశీ సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి చేసిన ఈ వాహనం భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయనుంది.

# పీహెచ్సీ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు వినతి

## -పీహెచ్సీ ఏర్పాటుతో పరిసర గ్రామాల ప్రజలకు మేలు

## - వైద్యాధికారులకు గ్రామానికి చెందిన పలువురి వినతి

**యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** తమ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో తమ గ్రామంతోపాటు పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవల విషయంలో మేలు జరుగుతుందని పలువురు గ్రామస్తులు చెప్పారు. నంది వనపర్తి గ్రామానికి చెందిన పలువురు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా వైద్య ఉన్నతాధికారుల్ని కలిశారు. గ్రామంలో ప్రభుత్వ భవనంలో ఆరోగ్య ఉపకేంద్రం ఉందని గ్రామ ప్రజల, పరిసర గ్రామాల ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపకేంద్రం స్థానంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని పలువురు గ్రామస్తులు జిల్లా ఉన్నత వైద్యాధికారులని కోరారు. నందివనపర్తి మేజర్ గ్రామపంచాయతీగా ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడంతో గ్రామానికి అనుసంధానంగా బొల్లిగుట్ట తండా, పిల్లిపల్లి, కొమ్మోని బావి, నీలి పోచమ్మ తండలతో పాటు అయ్యవారిగూడ, ఎనకింది తండా, సింగారం, కురుమిద్ద, తాడిపర్తి, చిన్న తుండ్ల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వైద్య సేవల ఆవశ్యకతను, ప్రజల వైద్య అవసరాలను గుర్తించి సత్వరమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారుల్ని కోరారు. స్పందించిన అధికారులు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది

## - టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి కెపిహెచ్బి కాలనీ మూడో పేస్ లోని బతుకమ్మ కుంట ను పరిశీలించారు. ఇక్కడ వాకింగ్, స్కేటింగ్, ఓపెన్ జిమ్ కు వచ్చే వారి వాహనాల పార్కింగ్ విషయమై సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రమేష్ బతుకమ్మ కుంట ను సందర్శించారు. మరోవైపు ఎక్కడ టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో ఇక్కడికి వచ్చే వారికి, బయట రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయడంతో స్థానికులకు ఇబ్బందికరంగా తయారయింది. ఈ మేరకు పార్కును సందర్శించిన రమేష్ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. వెంటనే వాహనాల పార్కింగ్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఫణీంద్ర, రంగమోహన్, పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన





**చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో సంస్కృతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు స్వయంగా రూపొందించిన పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణ పరిరక్షణ, స్మార్ట్ సిటీ నమూనాలు, నీటి సంరక్షణ పద్ధతులు తదితర ప్రాజెక్టులు ప్రదర్శించారు. చిన్నారులు తమ నమూనాల పని విధానాన్ని వివరిస్తూ సందర్శకులను మెప్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ.. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ ఆలోచనను అలవర్చుకోవాలని సూచించారు. విజ్ఞానం సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు.



## మార్చి నెలలో ప్రతి ఆదివారం ప్రాపర్టీ టాక్స్ పరిష్కార కార్యక్రమం

### శంషాబాద్ జోనల్ పరిధిలోని ప్రతి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాల్లో 10 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వాణ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జోనల్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెలలో ప్రతి ఆదివారం జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది ఈ కార్యక్రమం ద్వారా ఆస్తి పన్ను సంబంధిత సమస్యలు ఫిర్యాదులు పరితగతిన పరిష్కరించబడతాయన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కూడా ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమాన్ని మార్చి నెలలో ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శంషాబాద్ జోనల్ పరిధిలోని సంబంధిత కమిషనర్ల కార్యాలయాలలో నిర్వహించవలసిందిగా శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల పరిష్కారం, రివిజినల్ పిటిషన్లు,, ఆస్తి పన్ను అంచనాల సవరణలు బిల్ కలెక్టర్ ద్వారా, ఆర్టిజిఎస్ ద్వారా చెల్లించిన మొత్తాల నమోదు, ఆన్లైన్ బకాయిల సవరణ లాంటివే, కాకుండా కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సంబంధిత సమస్యలు, సెల్ఫ్ అసెస్మెంట్ విషయాలు, ఇతర ఆస్తి పన్ను సంబంధిత అంశాలను ఈ ప్రాపర్టీ టాక్స్ పరిష్కార కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని శంషాబాద్ జోనల్ పరిధిలోని అన్ని ఆస్తి యజమానులు, పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరడమైనది.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడికి మహేందర్ రెడ్డి నివాళి



**చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ అంత్యక్రియల్లో శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు పాల్గొన్నారు. సౌందర్ రాజన్ పార్థీవ దేహంపై పూలమాలలు ఉంచి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు రంగరాజన్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ప్రాంతం గొప్ప మేధావిని, ధార్మికవేత్తను కోల్పోయిందని మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. చిలుకూరు బాలాజీ ఆలయంలో సేవలందిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి అపరభక్తుడిగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భక్తి భావాన్ని పెంపొందించిన సౌందర్యరాజన్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్, మొయినాబాద్ ప్రాంత నాయకులు పాల్గొన్నారు.

## సంతోష్ వేలు గురుస్వామికి డాక్టరేట్ ప్రధానం



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** ఆధ్యాత్మిక--సామాజిక రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు హైదరాబాద్ మహానగరానికి చెందిన అంగాల పరమేశ్వరి పీఠం వ్యవస్థాపకులు తంగవేలు సంతోష్ వేలు గారికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. తమిళనాడులోని హోసూర్ నగరంలో ఫిబ్రవరి 28, 2026న నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును ఆయన అందుకున్నారు. సంతోష్ వేలు గురుస్వామి తన సొంత నిధులతో దాదాపు 50 దేవాలయాలను నిర్మించి, అయ్యప్ప భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ, ఉచిత దేవాలయ నిర్మాణాలు, ప్రతిష్టాపన వాస్తు విధానాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారు. సనాతన ధర్మంపై విశ్వాసాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని నగరవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ వేలు మాట్లాడుతూ, “అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ నుంచి గౌరవ డాక్టరేట్ రావడం ఆనందంగా ఉంది. ఈ అవార్డు ద్వారా నా మీద మరింత బాధ్యత పెరిగింది. భవిష్యత్తులో కూడా ఆధ్యాత్మిక, సామాజిక సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాను” అని తెలిపారు. హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల నాయకులు, కుటుంబ సభ్యులు, శిష్యబృందం ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల సురక్షిత రవాణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల బృహత్తర యజ్ఞం

### - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోత):** నగరంలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని కట్టడి చేయడంతో పాటు, విద్యార్థుల ప్రయాణాన్ని సురక్షితంగా, సామాన్యులకు సైతం అందుబాటులోకి తెచ్చేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టింది. కేవలం ఒక రవాణా వ్యవస్థగానే కాకుండా, సాంకేతికతకు సామాజిక బాధ్యతను జోడిస్తూ ఒక మహోన్నత లక్ష్యం దిశగా సైబరాబాద్ పోలీసులు అడుగులు వేశారు. ఈ మేరకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఏర్పాటుపై పీఎస్ఐఓసీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్య పరిష్కారం అనేది కేవలం రహదారుల విస్తరణతోనే సాధ్యం కాదని, ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, తల్లిదండ్రుల మధ్య సమన్వయంతో కూడిన ఒక నిరంతర యజ్ఞమని అభివర్ణించారు. ప్రైవేట్ వాహనాల్లో సింగిల్ ఆక్యుపెన్సీ డ్రాప్‌లను తగ్గించి, పూల్డ్ రూట్లను శాస్త్రీయంగా అమలు చేయడం ద్వారా వనరులు, రహదారులపై ఒత్తిడిని గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. పాఠశాల విద్యార్థులతో పాటు క్రీడా శిక్షణకు వెళ్లే వారికి కూడా ఈ రవాణా వ్యవస్థ రక్షణ కవచంలా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ వ్యవస్థ కేవలం రవాణాకే పరిమితం కాకుండా, సమాజంలో ఉపాధి కల్పించే ఒక సాధనంగా నిలవనుందన్నారు. శిక్షణ పొందిన గిగ్ వర్కర్లు, వెసులుబాటు కలిగిన ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు అ- టెండెంట్లుగా, మొబిలిటీ సూపర్‌వైజర్లుగా అవకాశం కల్పించనున్నామన్నారు. వీరందరికీ పోలీసు ధృవీకరణను తప్పనిసరి చేయడం ద్వారా విద్యార్థుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేదని సీపీ చెప్పారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులను ఒకే గొడుగు కిందికి తెచ్చి, విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, నాణ్యమైన, చవకైన ధరకే ప్రయాణ సౌకర్యం కల్పించనున్నామన్నారు.

**అత్యాధునిక సాంకేతికతతో వెన్నుదన్ను...**

అత్యాధునిక స్టార్టప్ సాంకేతికతను జోడిస్తూ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ పర్యవేక్షణలో పర్యావరణ సుస్థిరత, రూట్ ఆప్టిమైజేషన్, కాంప్లయెన్స్ డ్యాష్‌బోర్డులు, గేట్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ మొబిలిటీ వ్యవస్థ, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ, సురక్షిత రవాణా ప్రమాణాలు, నిర్వహణ పారదర్శకత, డిజిటల్ సమన్వయంసమయోచిత మార్గ ప్రణాళిక, కేంద్రిత, నియంత్రణ వ్యవస్థ, సేవల మానిటరింగ్ వ్యవస్థ, వంటి లండన్ మహా నగరం లోని టీఎఫ్-ఎల్ మాదిరిగా అత్యాధునిక సాధనాలతో ప్రతి విద్యార్థి ప్రయాణాన్ని నిరంతరం పర్యవేక్షించనున్నామని వివరించారు. ఈ వాహనాలకు సీసీటీవీ లను అనుసంధానం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు. 2026 జూన్ నెల నూతన విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి అందరి భాగస్వామ్యంతో ఈ ప్రజారవాణ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డీసీపీలు రంజన్ రతన్ కుమార్, శేషాద్రిని రెడ్డి, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవీద్ ఖాన్ మరియు సాంకేతిక నిపుణులు విజయ్ గణగం, అల్ఫ్రెడ్, అభినవ్, మనీష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజలకు వివరించాలి

### -ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల తరపున పోరాడాలి
### -మాజీ మంత్రి బి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
### -తొండుపల్లిలో కాంగ్రెస్, బిజెపిల నుండి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన యువకులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ తొండుపల్లిలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల నుండి పెద్ద ఎత్తున యువకులు శనివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి, ఇప్పటికీ నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదన్నారు. హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడాలన్నారు. ప్రజలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల్లో అందరూ గమనిస్తున్నారని సరియైన సమయంలో సరైన సమాధానం చెబుతారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు సునీల్, మంద శివ, అశోక్, కృష్ణ, రాచమల్ల వెంకటేష్, రవీందర్, మదన్, జీవన్, నిఖిల్, నితిన్, రుతిక్, తుప్పర హరి, కిషోర్, మధు, మహేందర్, రాహుల్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిద్యాల శ్రీనివాస్, రాచమల్ల జయసింహ, కొనమొల శ్రీనివాస్, కుమ్మరి అర్జున్, గిరి, పరంధాములు, రాచమల్ల రమేష్, మురళి గౌడ్, గౌస్ పాషా, ఫాతిమా, కొండ దర్శన్ గౌడ్, రమేష్ రాథోడ్, పోతుగంటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్ హోంగార్డ్స్ సంఘం ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ కిషన్ నాయక్‌కు వీడ్కోలు ఘన సన్మానం

### నూతనంగా హోంగార్డ్ ఆర్గనైజేషన్ బాధ్యతలు చేపట్టిన ఆర్ఎస్ఐ నయీమ్ కు స్వాగతం

**బాలానగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్‌లో అభినందన కార్యక్రమం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోంగార్డ్స్ ఆర్గనైజేషన్‌లో గత నాలుగు సంవత్సరాలుగా హోంగార్డ్స్ సంక్షేమం కోసం కృషి చేసిన ఆర్ఎస్ఐ కిషన్ నాయక్ కు ఘన సన్మానం నిర్వహించారు. బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లిన సందర్భంగా హోంగార్డ్స్ సంఘం ఆధ్వర్యంలో హెచ్ఏఎల్ బాలానగర్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. హోంగార్డ్స్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడంలో కిషన్ నాయక్ విశేష పాత్ర పోషించారని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. సేవాభావం తో పని చేసి హోంగార్డ్స్‌కు అండగా నిలిచిన ఆయన సేవలను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా హోంగార్డ్ ఆర్గనైజేషన్ బాధ్యతలు చేపట్టిన ఆర్ఎస్ఐ నయీమ్ కు స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తులో హోంగార్డ్స్ సంక్షేమం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బాలానగర్ జోన్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ వసంత రెడ్డి ని కూడా సన్మానించారు. హోంగార్డ్స్ సేవలు శాంతిభద్రతల పరిరక్షణలో కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి సంఘం కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హోంగార్డు ఉపాధ్యక్షుడు అశోక్, సైబరాబాద్ హోంగార్డ్స్ ఏఎస్ఎన్ మూర్తి, బి. గోపాల్, మన్మధరావు, లక్ష్మణ్, శర్మ, నరేష్, బుచ్చయ్య, లక్ష్మీనారాయణ, సంగన్న తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హోంగార్డ్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హోంగార్డ్స్ సంక్షేమం కోసం కృషి చేసిన అధికారులను గౌరవించడం ద్వారా సంఘం ఐక్యతను చాటిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ సన్మాన కార్యక్రమం హోంగార్డ్స్‌లో



# నిషేధిత జాబితా భూములు ఆన్లైన్లో నమోదు చేయాలి

**ఎమ్మెల్యేను కలిసిన ఫార్మా బాధిత రైతులు**

**రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు**

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**



**యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** ఫార్మా బాధిత గ్రామాల్లో అనేకమంది రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తించకపోవడంతో రైతులంతా నష్టపోతున్నారని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి రైతులంతా విన్నవించారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, నాలుగు గ్రామాల ఫార్మా బాధిత రైతులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని శనివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 2200 ఎకరాల్లో నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూముల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి రైతులకు న్యాయం చేయాలని ఇదివరకే అనేక పర్యాయాలు తమను ఆశ్రయించామని ఎమ్మెల్యేకు విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే 2200 ఎకరాల్లో దాదాపు 800 మంది రైతులు ఉన్నారని భూమిని నమ్ముకొని ఉన్నరైతులందరికీ రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ పథకాలు వర్తించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆన్లైన్లో రైతుల వివరాలు నమోదు చేసి తద్వారా రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని త్వరలోనే రెండు, మూడు రోజుల్లో కలెక్టర్ ద్వారా సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్, పర్యావరణవేత్త కవుల సరస్వతి తదితర రైతులు ఎమ్మెల్యేలను కలిసిన వారిలో ఉన్నారు.

# నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

**-నిరుద్యోగ యువతకు శిక్షణ -- ఆధునిక యంత్రాల టూల్ కిట్స్ పంపిణీ**

**- కిషన్ రెడ్డి, కేంద్ర గనుల శాఖ మంత్రి**



**బోయిన్పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించి ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని కేంద్ర బొగ్గు ఒ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కంటోన్మెంట్ ప్రాంతంలో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్తో కలిసి నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఆధునిక యంత్రాల టూల్ కిట్స్ను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ కుటీర పరిశ్రమలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ, టూల్ కిట్స్, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారం అందించడం ద్వారా వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**. ప్రతి ఒక్కరూ వారానికోసారి ఖాదీ దుస్తులు ధరించాలి**

ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ వారానికోసారి ఖాదీ దుస్తులు ధరించి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ఖాదీ ఉత్పత్తుల విక్రయాలు గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగాయని, తెలంగాణలో కూడా ఖాదీ ఉత్పత్తులను మరింత విస్తృతంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన పరికరాలు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మచ్చ బొల్లారం మార్కెట్ రోడ్డు ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు



**అల్వాల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం మార్కెట్ రోడ్డు ఫుట్పాత్లపై నిర్మించిన ఆక్రమణలను శనివారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ మున్సిపల్ అధికారులు భారీ బందోబస్తుతో తొలగించారు. రహదారిపై అనధికారికంగా ఏర్పాటు చేసిన షెడ్లు, వ్యాపార స్టాళ్లను జెసిబి సహాయంతో నిర్దాక్షిణ్యంగా కొట్టివేశారు. గతంలో వీరికి నోటీసులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో చర్యలు తప్పలేవని ట్రాఫిక్ డిసిపి లక్ష్మి ఏసిపి శంకర్ రాజ్ తెలిపారు. వాహనదారులకు పాదచారులకు ఇబ్బందులు కలిగించేలా పోటాపోటీగా ఇరువైపులా వ్యాపారులు అక్రమ నిర్మాణాలను కొనసాగించడం తో ప్రతిరోజు ఇబ్బందులు పడే ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేయడం పరిపాటిగా మారింది. దీంతోపాటు బొల్లారం రైల్వే గ్రేట్ వద్ద గంటల తరబడి ఎదుర్కొంటున్న ప్రజలు తమ వాహనాలను ఇటువైపు మళ్ళించడంతో ప్రతిరోజు ట్రాఫిక్ జామ్ జరుగుతుంది. పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా చర్యలు చేపట్టామని ట్రాఫిక్ సిఐ శంకరయ్య తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్లు కొనసాగిస్తామని, మళ్లీ ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. మార్కెట్ రహదారి విస్తరణలో ప్రజా ప్రతినిధికి అధికారులు అనుకూలంగా వ్యవహరించారంటూ పలువురు ఆరోపించారు. అతని నిర్మాణానికి ముందు వెనుక ఎంతో విస్తీర్ణంలో పులుసువేతాలు జరిగినప్పటికీ ఇరుకుగా ఉన్న ఆ ప్రాంతాన్ని మాత్రం అధికారులు కూల్చకపోవడం ప్రజలను ఆలోచింపజేసింది.




# మాదాపూర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

**-మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే మాదాపూర్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రి వారి సౌజన్యంతో సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో భాగంగా సిబ్బందికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్, రక్తపోటు, కిడ్నీ పనితీరును తెలిపే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. కిడ్నీల ఆరోగ్యానికి ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం పెట్టవచ్చని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## ఆర్డీవో పార్థసింహారెడ్డిని సన్మానించిన అనంత్ రెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన కె. పార్థ సింహారెడ్డిని శనివారం బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవోను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశోక్, శ్రీకాంత్ రెడ్డి, గణేష్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ టెక్నికల్ కళాశాలలో ఘనంగా 'పెగాసస్' వేడుకలు



**మేడ్చల్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** :కండ్లకోయలోని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్లో 'పెగాసస్' పేరుట సాంస్కృతిక మ హోత్సవం ఘనంగా నిర్వహించారు. సిఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటిగా ఈ వేడుక నిలిచిందని వారు తెలిపారు. వివిధ కళాశాలల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మహోత్సవాన్ని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్కు చెందిన 'టీమ్ ఆకృతి' ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించి, ఆతిథ్యం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా 'స్వరాకృతి' పేరుతో గాన పోటీ, నృత్య పోటీలు, చిత్రలేఖన పోటీ, ర్యాంప్వాక్, స్టాండ్అప్ కామెడీ వంటి పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేక ఆకర్షణగా బ్యాండ్ 'రాగ్' సంగీత కచేరీ నిర్వహించబడింది. ఈ వేడుకకు మిస్ యూనివర్స్ తెలంగాణ కాస్వి , పలు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు, సినీ నటులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మసూద్ ఖాన్ వీసా సినిమా ల సాంగ్ లాంచ్ కూడా జరిగింది. అలానే సరస్వతి మూవీ లాంచ్ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి , సీఈఓ అభినవ్ రెడ్డి , డైరెక్టర్ రాజి రెడ్డి , డీన్ మణయ్య , ఇతర డీన్లు హెచోడీలు, ఆకృతి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ రాజేందర్ హాజరయ్యారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ మహోత్సవం విద్యార్థుల్లో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను మరియు ప్రతిభను వెలికితీయడంలో ముఖ్య పాత్ర పోషించింది.

## మోత్కూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం



**దోమ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క ప్రయోగాలు చాలా అద్భుతంగా తయారు చేయడమైనది. అందులో భాగంగానే ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంకల్ప విద్యాపీఠం అధినేత దమ్ శెట్టి, జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొత్తపేట రామకృష్ణ దనేశ్వర్, గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బుద్ధారం సుజాత, మాజీ ఉపసర్పంచ్ కరణం శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సైన్స్‌పై ప్రతి విద్యార్థి పరిజ్ఞానం పెంచుకోవాలి

### ఎంఈవో చంద్రప్ప.



**కోటపల్లి ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు సైన్స్ వైపు పరుగులు తీస్తూ నూతన ఆవిశరణలు చేపడుతూ నూతనోత్తేజంతో ముందుకు సాగి జ్ఞానాన్ని మరింత పెంచుకోవాలని ఎంఈవో చంద్రప్ప విద్యార్థులకు తెలిపారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు లను అన్ని పాఠశాలలో విద్యార్థుల చిన్న చిన్న ప్రదర్శనలతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫైర్ కార్యక్రమంలో ఎంఈవో చంద్రప్ప ఆధ్వర్యంలో చేపట్టిన సైన్స్ ఫైర్ కార్యక్రమానికి తమ స్కూల్ విద్యార్థులతో పాటు చుట్టుపక్కల గల స్కూల్ విద్యార్థులకు చూపిస్తూ కనువిందు చేసారు. ఈ సందర్భాలు సారంగా మండల కేంద్రంలోని సాయి విద్యనికేతన్ అనే ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు కూడా కార్యక్రమాన్ని తిలకింపజేశారు.

## దాదాపూర్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి ఆహార సైన్స్ మేళా





**దోమ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి )** : మండల పరిధిలోని దాదాపూర్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి ఆహార సైన్స్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ వెంకట్ అలాగే విశిష్ట అతిథులుగా ఎంపీడీవో గ్యామా పాల్గొన్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండి సమస్యలు పరిష్కరించడం, ఆరోగ్యాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు సైన్స్ కు సంబంధం ఉందని, సైన్స్ ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అనేటివి ఉంటాయని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

### -జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా అనంతగిరిలో వచ్చే నెల మార్చి 2న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వివిఐపీల పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అత్యున్నత స్థాయి భద్రత కల్పించాలని ఆదేశించారు. హెలిప్యాడ్ భద్రత, కాన్వాయ్ రూట్ మ్యాప్, సభా ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి ప్రణాళికను వివరించారు. పర్యటన మార్గాల్లో ముందస్తు తనిఖీలు చేపట్టి, ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పర్యటన ప్రశాంతంగా ముగిసేలా సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పోలీసు సిబ్బందికి స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ సహా డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపల్లి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28** : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కనపరిచి వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన విండ్ మిల్, మంకీ గన్, ఎయిర్ పొల్యూషన్ ప్రాజెక్టు, ఎర్త్ క్వక్ అలారం ఎయిర్ కూలర్, సమతుల ఆహారం సోలార్ సిస్టం వంటి ప్రాజెక్టులు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి ముఖ్యంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ జి రవికుమార్ చేసినటువంటి బెర్నోలి సూత్రం పై తయారుచేసిన వాటర్ ఫౌంటెన్ బాల్ విద్యార్థులను బాగా ఆకట్టుకున్నది. విద్యార్థులు ఉపాధ్యాయులు అంతా కూడా ప్రాజెక్టులను సందర్శించి మెచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమును కొత్తపల్లి యూత్ సభ్యులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటి రెడ్డి ప్రారంభం గావించి విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను చూసి అభినందించడం జరిగింది తదుపరి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవికుమార్ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు రమేష్ కుమార్ గార్లు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించగా బహుమతి ప్రాదానోత్సవం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవికుమార్, పవన్ కుమార్, రమేష్, రమేష్ కుమార్, వెంకటేష్, శేఖర్, గౌసుద్దీన్ బాలకృష్ణ లక్ష్మణ్ వంటి ఉపాధ్యాయులు పాల్గొనడం



## మోమిన్‌పేట్ నూతన ఎస్సైగా భరత్ భూషణ్ బాధ్యతలు స్వీకారం

### -శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం --ప్రజల సహకారమే పోలీసులకు బలం

**మోమిన్‌పేట. ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా భరత్ భూషణ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్సై భరత్ భూషణ్ మాట్లాడుతూ, “మోమిన్‌పేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ నా ప్రధాన కర్తవ్యం. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా జీవించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. బాధితులకు తక్షణ న్యాయం అందేలా కృషి చేస్తాం” అని తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తూ, రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని కో రారు. మహిళల భద్ర తకు ప్రత్యేక ప్రాధ ాన్యం ఇస్తామని, గ్రామాల్లో పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. “పోలీసులు -- ప్రజలు కలిసి పనిచేస్తేనే నేరాల నివారణ సాధ్యమవుతుంది. ప్రజల సహకారం, సమాచారమే మా శక్తి” అని ఆయన పేర్కొన్నారు.



## జమాతే-ఇస్లామి హింద్ పరిగి ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**పరిగి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో జమాతే-ఇస్లామి హింద్ పరిగి తరఫున నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అలాగే కౌన్సిలర్‌లకు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ అలాగే కౌన్సిలర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సన్మాన కార్యక్రమంతో ప్రజాప్రతినిధుల్లో బాధ్యతాభావం మరింత బలపడుతుందని తెలిపారు. ప్రజాసేవా దృక్పథంతో ముందుకు సాగేందుకు ఇవి ప్రోత్సాహకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. సంస్థ తరఫున అతిథులకు పూలమాలలతో సన్మానం చేసి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జనాబ్ అబ్దుల్ మజీద్ షోయెబ్ (ప్రెసిడెంట్, యంజేపి తెలంగాణ), హాది పటేల్ , మహ్మద్ ఫయాజ్, తోపాటు ఆదిల్ ముఖ్యంగా పాల్గొన్నారు.



# పరిగి మున్సిపాలిటీలో బిఎల్ఓ--బిఎల్ఏ ల సన్నాహక సమావేశం




**పరిగి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ అలాగే జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 54 -- పరిగి అసెంబ్లీ నియోజకవర్గం పరిగి మున్సిపాలిటీ పరిధిలో బిఎల్ఓ -- బిఎల్ఏ లకు రాబోయే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారి అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఓలు), బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఏలు) పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం సందర్భంగా బిఎల్ఏలు, బిఎల్ఓలకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు. ఓటర్ల గుర్తింపు, ఫారాల పంపిణీ, ఓటరు జాబితా సవరణలు, పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేయాలని అధికారులూ కోరారు. రాబోయే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని సహకరించాలని 54-పరిగి నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి,



# ముగిసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం



**దోమ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : వికారాబాద్**
జిల్లా దోమ మండలానికి చెందిన వార్డ్ సభ్యులు,ఉప సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమం 24-02-2026 నుండి ప్రారంభమై 28-02-2026 న విజయవంతంగా పూర్తయ్యింది. ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం,గ్రామ పంచాయతీ తీర్మానాల విధానం, గ్రామ పంచాయతీలలో వార్డ్ సభ్యులు మరియు ఉప సర్పంచ్‌ల పాత్ర మరియు బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించబడింది. గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర,ప్రాముఖ్యతను వివరించి, సమర్ధవంతమైన పాలన కోసం అనుసరించాల్సిన విధానాలు తెలియజేయబడ్డాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో టీఓటీలు గా ముసుకు రవీందర్ రెడ్డి,సున్నాల మొగులయ్య ,ఏ.ఆనంద్,ఆనంద్ రావ్,కె. రామచంద్రయ్య,డి.నవేందర్ రెడ్డి,టి.రవి కుమార్,జి.రేవన్ గౌడ్ పాల్గొని శిక్షణ అందించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మొత్తం 204 మంది వార్డ్ సభ్యులకు దోమ మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ పి. గ్యామా సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ పి. గ్యామా గారు మాట్లాడుతూ.. ఈ శిక్షణ గ్రామ పాలనను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.



# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్ దినోత్సవ వేడుకలు

**బంట్వారం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఎస్ఓ శైలజ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,, సైన్స్ పై ప్రతి విద్యార్థి పరిజ్ఞానం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.ం



## నూతన ఆవిష్కరణలు అంది వచ్చిన సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలి



**అల్వాల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** అల్వాల్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిగు తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతాయని అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం బాష్యం హైస్కూల్లో జరిగిన వార్షిక సైన్స్ స్పెక్ట్రమ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వినూత్న శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులను పరిశీలించారు. ఇవి వారి సృజనాత్మకత, విశ్లేషణాత్మక నైపుణ్యాలు అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని అభివర్ణించారు. సైన్స్ ఆవిష్కరణల పట్ల విద్యార్థుల ఉత్సాహాన్ని ఆమె అభినందించారు. యువ అభ్యాసకులలో శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆమె నొక్కి చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం పరిశోధన, సాంకేతికత, ఆవిష్కరణలను అనుసరించమని విద్యార్థులను ప్రోత్సహించారు.

# నకిలీ వాహన బీమా రాకెట్ ఛేదన -- తొమ్మిది మంది అరెస్ట్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28. (ప్రజా జ్యోతి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ వాహన బీమా రాకెట్‌ను మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు ఛేదించారు. ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ పాలసీలు తయారు చేసి ప్రజలకు విక్రయిస్తున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి ఫిర్యాదు మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు. దాడుల్లో పెద్ద మొత్తంలో నకిలీ పాలసీ పత్రాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, సీల్స్ తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులు ప్రముఖ బీమా సంస్థల పేర్లను దుర్వినియోగం చేసి తక్కువ ప్రీమియంతో వాహన బీమా పాలసీలు ఇస్తామని నమ్మించి ప్రజలను మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ రాకెట్‌లో మరికొంత మంది ప్రమేయం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధితులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఈడిగ సంజయ్ గౌడ్



**బషీరాబాద్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఈడిగ సంజయ్ గౌడ్ ను ఎన్నుకొని, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి చేతుల మీదుగా శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నియామక పత్రం అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... నీళ్లు, నిధులు , నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమన్నారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారులకు సరైన గుర్తింపు లభించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు శాసనసభ - 2023 ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలం పూర్తవుతున్న తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారమే ఇల్లు లేని వారికి 250 గజాల ఇంటి స్థలం తో పాటు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు మంజూరు చేయాలని, ఆరోగ్య బీమా కార్డులు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరారు. ఈనెల మార్చి 15న ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావున ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వారాంతపు పరేడ్‌ను పరిశీలించిన ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వారాంతపు పరేడ్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎస్పీ, అనంతరం పరేడ్‌ను సమీక్షించి క్రమశిక్షణ, సమయపాలన శారీరక దృఢత్వంపై పలు సూచనలు చేశారు. పరేడ్ నిర్వహణ ద్వారా సమన్వయం, క్రమశిక్షణ పెరుగుతాయని పేర్కొన్న ఎస్పీ, విధుల్లో ఒత్తిడి ఉన్నప్పటికీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్‌కు 2న సీఎం రేవంత్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** ఏనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 2వ తేదీన వికారాబాద్‌కు రానున్నారు. అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో నిర్వహించిన ఏఐసీసీ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎస్ఏపీ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్లు సుధీర్ (ఎల్.బి), రాజేశ్వరి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఇంటెలిజెన్స్, సీఎం సెక్యూరిటీ విభాగాల అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రం నరసింహారెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.